నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES



19th ANNIVERSARY YEAR

**19 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



ఆదివారం | 10-03-2024 | సంపుటి : 19 | సంచిక : 291 | పేజీలు : 8 | రూ॥ 6.00





# పంతమా! భరతమా!!













- మల్లారెడ్డి వరకే పరిమితమా?
- అక్రమార్కులందరికీ శంకరగిరి మాణ్యాలేనా?
- మల్లారెడ్డి మీద సాగుతున్నదానికి పేరేది?
- తప్పు చేసినందుకు శిక్షా?
- తెలంగాణలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వాళ్లు కోకొల్లలు!

## వాళ్లందరి మీదకు వెళ్తాయా? బుల్డోజర్లు?

- అనేక నాలాలు మాయం.
- గుట్టలకు, గుట్టలే మింగేశారు.
- దేవుళ్లకే శఠగోపం పెట్టారు.
- తవ్వితే బైటపడేవన్నీ అక్రమాలే!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888








నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES
రెమ్‌డెసివిర్ బ్లాక్ మార్కెటింగ్
-05-2021 సంపుటి : 17 సంచిక : 33 పేజీలు : 8 రూ॥ 6.00
రియల్ రాబందుల చేతుల్లోకి
భూదాన్ భూములు

- హైదరాబాదు చుట్టూ భూదాన్ భూములు అన్యాక్రాంతం!
- దుర్మార్గులను వేటాడితే రేవంత్ పేరు చరిత్రలో పదిలం.
- కొందరికే పరిమితం చేస్తే రేవంత్ చిక్కుకునేది రాజకీయ సుడిగుండం.
- సొంత పార్టీ నుంచే ఎదురౌతాయి గండాలు.
- మొదలు పెట్టింది దీక్షలా పూర్తి చేస్తారా!
- ఇతరులను లొంగదీసుకునే ఎత్తుగడలో భాగమా?


8 లో




'కొమటికుంట' లో "వాసవి" విధ్వంసం?

'నేటిధాత్రి' లో ఎక్స్ క్లూజివ్ స్టోరీ

19 ANNIVERSARY YEAR

నేటిధాత్రి

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

| ఆదివారం | 10-03-2024 | సంపుటి : 19 | సంచిక : 291 | పేజీలు : 8 | రూ॥ 6.00 |
|---|---|---|---|---|---|





# ఒంటరి ప్రయాణమే మేలు!

- పొత్తులతో ఒరిగేదేమీ లేదు.
- బీఆర్ఎస్ ఎక్కడా బలహీన పడలేదు.
- కార్యకర్తలు ఎక్కడా పక్క చూపులు చూడడం లేదు.
- నాయకులే గోడ మీద కూర్చున్నారు.
- అధిష్టానం డైలమా మంచిది కాదు.
- పొత్తులో సీట్లు పంచి ఇవ్వడం కన్నా,పార్టీ నేతలకిస్తేనే మేలు.
- ఒకవేళ ఓడిపోయినా మళ్ళీ బలపడేందుకు కృషి చేస్తారు.
- పార్టీలో ఎంత కాలమున్నా పదవులు రావనేలా చేయకండి.
- అవకాశవాదులు వెళ్ళి పోయినా అసలైన వారు మిగులుతారు.
- ఎన్నటికైనా వాళ్లే మిగులుతారు.
- పార్టీకి వాళ్లే దిక్కవుతారు.
- ఇప్పటికైనా అభ్యర్థుల ఎంపిక క్యాడర్‌కు వదిలేయండి.
- పొత్తులు పక్కన పెట్టేయండి.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999 , 9908658888


హైదరాబాద్, నేటిధాత్రి:

త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒంటరిపోరే మేలు చేస్తుంది. పొత్తులతో మరింత నష్టమే జరుగుతుంది. పార్లమెంటు ఎన్నికలు అంటే జాతీయ స్థాయి పార్టీలకే పట్టం కట్టాలనేమీ లేదు. ప్రజలు ఎవరు కావాలని కోరుకుంటే ఆ పార్టీయే ఎక్కువ సీట్లు గెల్చుకుంటుంది. అలా అనుకుంటే ఏ పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలు గెలవకూడదు. జాతీయ స్థాయిలో కూటములే వుండకూడదు. అందువల్ల పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పొత్తుల కోసం ఎదురుచూడడం నాయకుల, కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా చేస్తుంది. గడచిన శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 37 శాతం ఓట్లు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 2శాతం ఓట్లు వచ్చాయి. ఆ రెండు శాతం ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు కలిసివస్తాయేమో? అన్న ఆలోచన తప్పు. పార్లమెంటు ఎన్నికలు ఫలితాలకు ఎలాంటి ప్రత్యేకమైన సిద్దాంతాలు వుండదు. కొందరు పార్లమెంటు ఎన్నికలు అనగానే ప్రజలు జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు గురించి జాతీయ పార్టీల వైపు మాత్రమే మొగ్గు చూపుతారనే వాదనలు నిజం కాదు. ఎన్నికలు వచ్చిన సమయంలో ప్రజల ఆలోచనలు ప్రస్ఫుటిస్తాయే గాని, జాతీయ పార్టీలే గెలుస్తాయన్న దానికి సైద్దాంతిక రుజువులు ఎక్కడా లేవు. కొందరు గత పార్లమెంటు ఎన్నికల ముందు 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్ 85 స్థానాలు గెల్చుకొని ప్రభంజనం సృష్టించింది. ఆ ఎన్నికల్లో ఒకే ఒక్క సీటు గెల్చిన బిజేపి రాష్టంలో నాలుగు పార్లమెంటు స్థానాలు గెలిచింది. కొడంగల్‌లో ఓడిపోయిన రేవంత్‌రెడ్డి, మల్కాజిగిరి నుంచి గెలిచారు. నల్లగొండలో ఓడిపోయిన వెంకటరెడ్డి భువనగిరిలో గెలిచాడు. ఇలా కొన్ని సూత్రీకరణలు చెబుతుంటారు. వాటికి ఎలాంటి నిబద్దతలు లేవు. ఎందుకంటే ఉమ్మడి రాష్టంలో తెలుగుదేశం పార్టీ ఏకంగా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష హెూదా దక్కించుకున్నది. ఆ ఎన్నికల ముందు ఇందిరాగాంధీ హత్య చేయబడ్డారు. దేశమంతా సానుభూతి పవనాలు వీచాయి. కాంగ్రెస్ 408 స్థానాలు గెల్చుకొని రికార్డు సృష్టించింది. అలాంటి రికార్డు ఏ పార్టీ సృష్టించలేదు. అలాంటి సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం స్వీప్ చేసింది. సుమారు 33 స్థానాలు గెల్చుకొని ప్రతిపక్ష హెూదాను సొంతం చేసుకున్నది. రాజకీయాలలో ఫలితాలకు ప్రత్యేకమైన లెక్కలేమీ వుండవు. జనం ఆ సమయంలో వారి బావోద్వేగాలు కూడా ప్రభావితమౌతాయి. సరిగ్గా ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులే బిఆర్ఎస్‌కు కలిసి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బొటాబొటీ మెజార్టీతో అధికారంలోకి వచ్చింది. అయితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్థిరంగా వున్నట్లు ఆ పార్టీ నాయకులే నమ్మడం లేదు. బిఆర్ఎస్ నాయకులు ఎక్కడా రాష్ట ప్రభుత్వంపై కుట్రలు చేస్తామని చెప్పడం లేదు. కాకపోతే రాజకీయ వి మర్శలు చేస్తూ వుంది. అంత మాత్రాన కుట్రలు చేస్తుందని చెప్పాల్సిన అవసరం లేదు. బిఆర్ఎస్ నాయకులు ఒకసారి అంటే సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే పదిసార్లు మమ్మల్ని టచ్ చేస్తే ఏమౌతుందో చూడండి? అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నాడు. ఇది కూడా బిఆర్ఎస్ కలిసి వచ్చే అంశమే. ఎందుకంటే ఒక రకంగా వాళ్ల ప్రభుత్వంపై వాళ్లకే నమ్మకంలేకుండాపోతోందన్న ప్రచారం విసృతంగా జరుగుతోంది. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీల అమలు అంతంత మాత్రంగానే వుండేలా కనిపిస్తున్నాయి. పైగా కరంటు కష్టాలు ఈ వేసవిలో ఎలా వుంటాయన్నదానిపై కూడా ఇప్పుడే చర్చ జరుగుతోంది. కోతలు కనిపిస్తూనే వున్నాయి. రైతులు సంతోషంగా వున్నట్లు మాత్రం కనిపించడం లేదు. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. బావులు ఎండిపోతున్నాయి. బోర్లలో నీళ్లు సరిగ్గా రావడం లేదు. కొత్తకొత్త బోర్లు రైతులు వేసుకోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇవి ఎన్నికల నాటికి పెరిగితే కాంగ్రెస్‌కు నష్టం జరిగే అవకాశం వుంది. అయితే ఆ ఓటు బిజేపికి వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాత్రం బిఆర్ఎస్ మీద వుంది. బిఆర్ఎస్ బలంగా వుందన్న సంకేతాలు పార్టీ పంపాల్సిన అవసరం లేదు. ప్రజల్లో నిజంగానే బిఆర్ఎస్ బలంగా వుంది. కాని పార్టీ అధిష్టానమే డైలమాలో వుంది. గెలుస్తామా? లేదా? అన్న సంశయం పార్టీ పెద్దల్లోనే కనిపిస్తోంది. ఆ కలవరం బిజేపికి అనుకూలంగా మారే ప్రమాదం వుంది. అందువల్ల గోడ మీద వున్నట్లు అనిపిస్తున్న నాయకులను పక్కన పెట్టండి. వెళ్లే వాళ్లను వెళ్లనీయండి. పార్టీకి పెట్టని గోడలాంటి ద్వితీయ స్థాయి నాయకత్వం ఎంతో బలంగా వుంది. వారిని ప్రోత్సహించండి. అప్పుడు పార్టీ మరింత బలపడుతుందే కాని, బలహీనపడదు. గోడమీద పిల్లుల లాంటి నాయకులను ఇంత కాలం ప్రోత్సహించి, పార్టీకి కొమ్మలు లేకుండా చేసుకున్నారు. ఇప్పటికైనా అసలు కొమ్ములను కాపాడుకోండి.

గత ఎన్నికలలో కాంగ్రెస్ అనుసరించిన ఫార్ములాను ఇప్పుడు బిఆర్ఎస్ అనుసరిస్తే కారుకు తిరుగే వుండదు. పదేళ్ల పాటు అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ఎవరి పొత్తుల కోసం ఆరాటపడలేదు. వెంపర్లాడలేదు. ఒంటరి పోరుకే సై అన్నది. వామపక్షాల మద్దతు తీసుకున్నా, ఒకే ఒక సీటు ఇచ్చింది. అంటే గెలుస్తామన్న నమ్మకం వారిలో బలంగా పెంచుకున్నది కూడా పార్టీయే. అందుకు నాయకుడు ధైర్యంగా వుండాలి. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎక్కడా వెనుకడుగు వేయలేదు. హుజూరాబాద్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో గెలవడని తెలిసినా బల్మూరు వెంకట్‌ను ఎన్నికల్లో నిలిపారు. అదీ నాయకుడి ధైర్యమంటే..ఇప్పుడు బిఆర్ఎస్ అనుసరించాల్సిన ఫార్ములా ఇదే..ఎక్కడ తమకు సీట్లు తక్కువ వస్తాయో అన్న అనుమానం వుంటే, పార్టీ శ్రేణుల్లో కూడా నిస్తేజం ఆవహిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అందరికన్నా ముందు అభ్యర్థులను ప్రకటించి తప్పు చేశారు. ఇప్పుడు ఆలస్యం చేసి తప్పు చేస్తున్నారు. కాలం గడిచే కొద్ది నాయకుల్లో ఆలోచనలు పెరుగుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావం మూలంగా కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు వార్తలు కనిపిస్తున్నాయి. కాని ప్రజల్లో మాత్రం కాంగ్రెస్‌కు అంత ఆదరణ లేదనే చెప్పాలి. కాళేశ్వరం మీద కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టి, నీళ్లు లేని పరిస్థితులను వివరిస్తే ప్రజలు బిఆర్ఎస్‌ను ఆదరిస్తారని చెప్పడంలో సందేహంలేదు. లేకుంటే కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలే నిజమని నమ్మే పరిస్థితి మరింత పెరుగుతుంది.

రాష్టంలో బిఎస్పీని ప్రోత్సహించడం అంటే బహుజనులకు చేరువ కావడం. .అదే బిఆర్ఎస్ పార్టీలో వున్న బహుజనులకు ప్రాదాన్యత కల్పిస్తే మేలు. ఇతర పార్టీల నాయకులను నెత్తిన పెట్టుకోవడం ఇకనైనా మానుకోవాలి. నిజానికి అవకాశ వాదులను పార్టీ ఎంపిక చేస్తే, ఒక వేళ గెలిచినా వుంటారన్న నమ్మకం లేదు. అదే బగుడు నేతలకు, ద్వితీయ శ్రేణులకు అవకాశం కల్పిస్తే వాళ్లు పార్టీకి పెట్టని గోడలా నిలుస్తారు. పార్టీని కాపాడుకుంటారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ అంటే బడుగులకు పెద్ద పీట వేస్తుందన్న నమ్మకం మరింత పెగాలి. ఉమ్మడి రాష్టంలో తెలుగుదేశం పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ అన్న పేరుండేది. ఆ పార్ములానే ఇప్పటికీ ఆ పార్టీకి ఆదరణ వుంది. ఆంధ్రప్రదేశ్‌లో బలంగా వుంది. తెలంగాణలో కూడ ఇంత కాలమైనా దాని ఉనికి అంతో ఇంతో వుంది. ఏ పార్టీనైతే బడుగులు ఓన్ చేసుకుంటారో ఆ పార్టీకి ఎంత కాలమైనా ఉనికి వుంటుంది. కాంగ్రెస్ పార్టీలో ఎంత రెడ్డి ఆధిపత్యం వున్నా, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేసేది కాంగ్రెస్సే అని బలంగా నమ్ముతారు.

తెలంగాణలో బిఆర్ఎస్ అదికారంలో వున్నంత కాలం బడుగులకు అనేక సంక్షేమ పధకాలు అమలు చేసింది. దానిని నిలుపుకోవాల్సిన అవరసం వుంది. దానిని విసృతంగా ప్రచారం చేసుకోవాలి. కాకపోతే బడుగుల నేతలకు మరింత ప్రాధాన్యం కల్పించాలి. పార్టీవేదికల మీద ప్రతపక్షంలో వున్నప్పుడైనా ప్రాధాన్యత పెంచాలి. పార్లమెంటు ఎన్నికల్లో వారికి టిక్కెట్లు ఇవ్వండి. జనామోదం పొందండి. మెజార్టీ సీట్లు గెల్చుకోండి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## మెదక్ ఎంపీగా కేసీఆర్ పోటీ ఖాయమా ?



5 లో


నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

ఆదివారం | 10-03-2024 | సంపుటి : 19 | సంచిక : 291 | పేజీలు : 8 | రూ॥ 6.00

## 11న తెలంగాణ కేబినెట్ సమావేశం



**హైదరాబాద్, నేటిధాత్రి:** ఈ నెల 11వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. మంత్రులతో పాటు అధికారులు కూడా హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ





- మెట్రో విస్తరణపై కేంద్రానికి ఫిర్యాదులు తగవు
- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, నేటిధాత్రి:** హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడు తున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ. 148.05 కోట్లతో నిర్మించిన లెవల్ వన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో ఢిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ. 50 వేల కోట్లతో మూసీనదిని ఆధునీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్ఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు. వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డికి బీఫారం అందజేసిన కేసీఆర్



**నేటిధాత్రి, డెస్క్ :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డికి భారత్ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీ ఫారం అందజేశారు. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డిని కేసీఆర్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఉమ్మడి పాలమూరు జిల్లా నేతల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నారు. నవీన్ కుమార్ స్వస్థలం నందిగామ మండలం మామిడిపల్లి.

ఆయన ఉమ్మడి పాలమూరు జడ్పీ వైస్ చైర్మన్‌గా సేవలందించారు. స్థానిక సంస్థల కోటాలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ నెల 4న నోటిఫికేషన్ వెలువడగా.. ఈ నెల 28న పోలింగ్ జరుగనున్నది.



## ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నేటిధాత్రి, డెస్క్ :** ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రంలో కరువు కనిపిస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కార్యకర్తల సమన్వయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నామని రైతులు చెబుతున్నారని తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయం
- జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు
- కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ. 35 కోట్ల భారం
- 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3 నెలల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ. 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ. 35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నా మని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నాంమన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని


నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ. 280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ. 418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద

5 లో

## ఎంపీ ఎలక్షన్స్ ఉన్నాయని కాంగ్రెస్ ఈ మాత్రం

# ఈ మాత్రం కరెంట్ ఇస్తోంది

### ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్, నేటిధాత్రి:** కేసీఆర్ పాలనలో ఏ రోజు కూడా కరెంట్ పోలేదు.. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు మొదలయ్యాయని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. నిన్న ఒక ఊరికి వెళ్తే కరెంట్ కోతలు మొదలయ్యాయని రైతులు ఆవేదన చెందారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మున్నూరు కాపు సంఘం నేతలు తెలంగాణ భవన్‌లో హరీశ్ రావును కలిసి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మీ వినతిని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దృష్టికి తీసుకు వెళతాం. మీ ఆలోచనలను వివరిస్తాము. కేసీఆర్ ఎక్కువ మందికి అవకాశం ఇచ్చే వ్యక్తి. మున్నూరు కాపు నేతలకు గతంలోనూ ఎంతో మందికి అవకాశం కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో 13 హామీలు అన్నారు. డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ అన్నారు. ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదని విమర్శించారు హరీశ్ రావు. బోనస్ విషయంలో దగా, రుణమాఫీ విషయంలో దగా, ఉచిత కరెంట్ విషయంలో దగా, రైతు బంధు విషయంలో దగా.. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అన్నట్లు ఉంది. చెప్పుకుంటూ పోతే మొత్తం 420 దగాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ఈ మాత్రం కరెంట్ ఇస్తోంది. ఎన్నికలు అయిపోతే కరెంట్ కోతలు పూర్తి స్థాయిలో ఉంటాయని హరీశ్ రావు అన్నారు.

మోదీని బడే భాయ్ అని, ఎల్లప్పుడూ ఆయన ఆశీర్వాదం ఉండాలని రేవంత్ అన్నాడు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదు అని రేవంత్ చెప్పకనే చెప్పారు. దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ఇక్కడ కాంగ్రెస్ ఓడిపోతే పోయేదేమీ లేదు. కాబట్టి తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ పోరాటంతోనే సాధ్యం అవుతుందన్నారు. రుణమాఫీ, రైతు బంధు, కరెంట్, బోనస్ ఇవ్వనందుకు రైతులు ఏకమై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చురక పెట్టాలన్నారు హరీశ్‌రావు.

బాండ్ పేపర్ ఇచ్చి రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ ఓడిపోతేనే.. కాంగ్రెస్ హామీలు అమలు అవుతాయన్నారు. మార్చి నెలాఖరుకు ఎండలు ముదిరితే పంట సాగు ఎలా అని రైతులు ఆందోళన పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. రెండు సార్లు గేలిపిస్తే పార్టీకి మోసం చేశారు బీబీ పాటిల్. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతి పక్ష హెూదా కూడా వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు హరీశ్ రావు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీ,ఎమ్మెల్యే

**రామడుగు, నేటిధాత్రి:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 56 ఫీట్ల అతిపెద్ద జాతీయ జెండాను కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ భారత జాతి స్వాతంత్ర్యానికి గుర్తింపు ఈజెండా అని ఎన్నో మహత్తర ఆశయాల సంకేతంగా ఏర్పడిన ఈత్రివర్ణ పతాకం డెబ్బై ఏడు ఏళ్లుగా స్వతంత్ర్య భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతూ రెపరెపలాడుతోందని అన్నారు. ఈజెండాను చూస్తే గాంధీ, బోస్, భగత్ సింగ్, సావర్కర్ వంట. స్వతంత్ర సాధన కోసం ఉద్యమించిన నేతల త్యాగం గుర్తొస్తుందని అన్నారు. ఈమువ్వెన్నెల జెండా రూపొందించిన పింగళి వెంకయ్య మన తెలంగాణ వాడు కావడం గర్వకారణం అని అన్నారు. ఎవరెస్టు ఎక్కినా, చంద్ర మండలంపై అడుగు పెట్టినా, అంతర్జాతీయ స్థాయిలో ఆటల్లో రాణించినా, ఇలా విజయం సాధించిన ప్రతి సందర్భంలో కళ్ల ముందు కనిపించేది దేశపు జెండాయే. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే జాతీయ పతాకంను ఎగరేయకపోతే ఆవిజయానికి విలువే ఉండదని బలంగా విశ్వసిస్తారని ఆత్రివర్ణ పతాకం అంతెత్తున రెపరెపలాడుతుంటే ఏదో తెలియని భావోద్వేగం కలుగుతుంది అన్నారు. ముఖ్యంగా బానిసత్వాన్ని ఎదిరించి గెలిచిన భారత్ లాంటి దేశాల్లో జాతీయ జెండాకున్న ప్రాధాన్యత వెలకట్టలేనిది. భారతదేశ జాతీయ పతాకం గొప్పతనం ఇప్పుడు మరింత రెట్టింపైంది. మన జెండా పవర్ ఏంటో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిరూపించింది. ఆయుద్ధంతో ఆయా దేశాల్లో నివసించే విదేశీ పౌరులంతా తమ తమ దేశాలకు ఎట్లా వెళ్లాలో తెలియక అల్లాడుతుంటే ఉక్రెయిన్ లో నివసించే తమ దేశ పౌరులను పంపించాలని ఆయా దేశాలు మొత్తుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కానీ ఆసమయంలో మన ప్రధాని అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ ప్రధానులతో మాట్లాడి ఒప్పించి ప్రత్యేక విమానాన్ని పంపించి ఉక్రెయిన్ లో ఉన్న మన పౌరులందరినీ సురక్షితంగా తీసుకురాగలిగారు. ఇతర దేశాల పౌరులు సైతం మన జెండా చేతపట్టి అక్కడింది సురక్షితంగా బయటపడ్డారు. ఏదేశ జాతీయ జెండాకు ఎక్కువ గౌరవమిస్తారో తెలుసా? ఏదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందో, ఏదేశంలో ఆర్ధిక ప్రగతి వేగం పుంజుకుంటుందో, ఏదేశంలో సమానత్వం వెల్లివిరుస్తుందో ఆదేశ జెండాను యావత్ ప్రపంచం గౌరవిస్తోందని, ఆర్ధిక ప్రగతిలో పదవ స్థానంలో ఉన్న భారత్ నేడు ఐదవ స్థానానికి చేరుకుందని, ప్రపంచ దేశాలన్నీ గర్వపడేలా అత్యున్నత ప్రజాస్వామ్య పాలన మన దేశంలోనే కొనసాగుతోందని, మన పక్కనే ఉన్న పాకిస్తాన్ కు కూడా మనతోపాటే స్వాతంత్ర్యం వచ్చింది. ఆదేశానికి జాతీయ జెండా ఉంది. కానీ ఆదేశాన్ని, ఆదేశ జెండాను ప్రపంచ దేశాలు గౌరవిస్తున్నాయా? లేదు. ఎందుకంటే ఆదేశంలో అసలు



ప్రజాస్వామ్యమే లేదు. ఆదేశంలో హిందువులు బతకగలరా?. లేదు. ఆదేశంలో మహిళలకు స్వేచ్ఛ ఉందా? లేదు. పేరుకే ప్రజాస్వామ్యం కానీ అంతా మిలటరీ చెప్పినట్లు పాలన కొనసాగాల్సిందే, లేకుంటే ప్రధాని అయినా దేశాధ్యక్షుడినైనా జైల్లో వేస్తారు లేదా ఆదేశం వదలి పారిపోతారు. జనరిక్ ఔషధాల తయారీలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారత్ ను నిలిపారని, ప్రపంచ డిమాండ్ లో యాభై శాతానికి పైగా భారత్ వ్యాక్సిన్లు తయారు చేస్తోందని, కరోనా వ్యాక్సిన్ ను ప్రపంచానికి అందించి ప్రాణాలను కాపాడారని కొనియాడారు. సిమెంట్, బొగ్గు, ఉక్కు ఉత్పత్తిలోనే ప్రపంచంలోనే భారత్ రెండవ స్థానంలో, విద్యుత్ ఉత్పత్తిలో మూడవ స్థానంలో నిలిపారని, మరో ఐదేళ్లలో ప్రపంచంలోనే భారత్ ఆర్ధిక ప్రగతిలో మూడవ స్థానానికి చేర్చబోతుందన్న చర్చ జరుగుతుందని, 2047 నాటికి మొదటి స్థానం చేరే దిశగా మోడీ పాలన కొనసాగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన జాతీయత భావను స్ఫూర్తి నింపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను హృదయపూర్వకంగా గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా నేచర్ యూత్ క్లబ్ సభ్యులను వారు అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, ఒంటెల కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎడవెల్లి కరుణశ్రీ, మడ్డి శ్యాంసుందర్ గౌడ్, జవ్వాజి హరీష్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పర్శరాం గౌడ్, మాజీ సర్పంచ్ లు నేరెళ్ల అంజయ్యగౌడ్, కళ్యాం సత్తమ్మ, దాసరి సత్తమ్మ, కర్ర సత్య ప్రసన్న, చుట్టుపక్కల గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో బండ రాజశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ పాషా, అక్షర, ఆల్ఫోర్స్, శ్రీప్రగతి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, నేచర్ యూత్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ రవన్న స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తాం

**▶▶సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్.**




**కారేపల్లి, నేటిధాత్రి:**

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ రవన్న, ప్రజాపంథా సీనియర్ నాయకులు పిండిప్రోలు సర్పంచ్ రాయల నాగేశ్వరరావుల వారిద్దరి పోరాట స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకొని మాస్ లైన్ పార్టీతో ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ అన్నారు. భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సమ సమాజమే లక్ష్యంగా 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన భారత విప్లవోద్యమ నేత సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ వర్ధంతి మరొకరు రవన్న తమ్ముడు ప్రజాపంథా సీనియర్ నాయకులు పిండిప్రోలు సర్పంచ్ (5 టైమ్స్) ప్రజాధరణ పొందిన ప్రజానేత కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు మొదటి వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కామ్రేడ్ రవన్న ,కామ్రేడ్ నాగన్నల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది.. సందర్భంగా మాస్ లైన్ నేత రాకేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి భారత విప్లవోద్యమానికి పోరాడారు, కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు ఐదు పర్యాయాలు ప్రజా ప్రతినిధిగా ఉంటూ నిత్యం ప్రజలలో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారు. వీరిద్దరి మరణం భారత విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు, ప్రజాపంథాకి తీరని నష్టం అయినప్పటికీ వారిద్దరి పోరాట స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకొని మాస్ లైన్ పార్టీతో ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్మిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల నాయకులు చల్లా రాజు నాయకులు ప్రణయ్ చరణ్ తేజ్ ముత్తయ్య వెంకటేశ్వర్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఈ.ఓ. కృష్ణప్రసాద్ కు కౌన్సిలర్ నరాల శేఖర్ ఆత్మీయ సన్మానం

**●కేదారేశ్వరస్వామి ఆలయ సందర్శన నేపథ్యంలో**

**వేములవాడ, నేటిధాత్రి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 21వ వార్డులో గల రాజన్న ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయాన్ని మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి డి.కృష్ణ ప్రసాద్ ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. దర్శనానికి వచ్చిన పురజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా తగు జాగ్రత్తలు తీసుకొమ్మని ఆలయ సిబ్బంది తగు సూచనలు చేశారు. శ్రీ కేదారేశ్వర ఆలయాన్ని ఈఓ కృష్ణ ప్రసాద్ సందర్శించిన నేపథ్యంలో



స్థానిక 21వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్ వారికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. వీరివెంట ఆలయ ఏఈఓ ప్రతాప నవీన్ కుమార్,అప్పాల కరుణాకర్,పూదరి శేఖర్ వార్డు ప్రజలు నేరేళ్ల శ్రీధర్ గౌడ్ తూపుకారి శ్రీనివాస్, కొప్పుల లింగమూర్తి,నేరేళ్ల ప్రశాంత్, కూరగాయల శేఖర్, ,తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ మునిసిపాలిటీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన

**నస్పూర్, నేటిదాత్రి:**

నస్పూర్ మున్సిపాలిటీలో 4 కోట్ల 3 లక్షల రూపాయాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న.. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు (హిమ్మత్ నగర్), 15వ వార్డు(సంగమల్లయ్య పల్లె) వార్డుల్లో వలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు.. ఈ కార్యక్రమంలో అధికారులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# మిట్టపల్లి గ్రామంలో బోర్ల శంకుస్థాపన

**●సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే అభినందించిన గ్రామస్తులు**



**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని మిట్టపల్లి గ్రామంలో చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఎస్ డి ఎఫ్ నిధులతోని శనివారం రోజున మిట్టపల్లి గ్రామంలో రెండు బోర్ల కి శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామంలోని నీటి సమస్యల గురించి వారికి తెలుపగానే నెలరోజుల వ్యవధిలోనే వారు మిట్టపల్లి గ్రామానికి రెండు బోర్లు ఇవ్వడం చాలా సంతోషకరమని మహిళలు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాలలో గత ప్రభుత్వం చెన్నూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పైన ఏ రోజు కూడా పట్టించుకోకుండా వారు నిర్లక్ష్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా రూపొందించుకొని ఒక్కొక్కటిగా ప్రతి గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చేయడం జరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ ఇప్పటికే మిట్టపల్లి గ్రామానికి 7 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే రానున్న రోజుల్లో కూడా మిట్టపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ సాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంబ శివుని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

**ఎండపల్లి, నేటిధాత్రి**

ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని శ్రీ సాంబ శివుని దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన లిప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మంగపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**మంగపేట, నేటిధాత్రి:**

మంగపేట మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం తల్లి జయలక్ష్మి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ పరామర్శించిన ములుగు జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అలాగే మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామ పంచాయితీలోని శనగకుంట లో పెద్దల దేవేందర్ కీ చెందిన ఇల్లు ఇటీవలే అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, అలాగే గుండె ఆపరేషన్ చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆరెల్ల దేవేందర్ ని పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమని అన్నారు, అలాగే మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య కుమారుని వివాహం



ఇటీవల జరగగా ఈరోజు వారి ఇంటికి వెల్లి నూతన నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం ,జిల్లా నాయకులు, పచ్చ శేషగిరిరావు,తాటి కృష్ణ , కూర్బన్ అలీ, చిట్టీమల్ల సమ్మయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి పార్వతి, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహరావు , నర్సింహాసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ ,మండల నాయకులు, కాకులమర్రి భాస్కర్ బాబు, తదురు రఘు,మెరుగు వెంకటేష్, రానప్రతాప్ రెడ్డి ,నరేందర్, రథంసింగ్, సమ్మయ్య, జనార్ధన్ , చిప్ప నాగరాజు, గుడిసెవా నాగేశ్వరావు,యూత్ నాయకులు గౌని రమేష్,, శేఖర్,ఫిరోజ్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి ,తదితరులు పాలుగోన్నారు

# ప్రజలందరూ బోలా శంకరుని ఆశీస్సులతో సుఖంగా జీవించాలి బండి రమేష్

**కూకట్పల్లి, నేటిధాత్రి:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం,కూకట్పల్లిలోని పాతశివాలయం, ఏ వి బి పురం,మూసాపెట్ లలోని శివాలయాలలో ప్రత్యేక పూజలు కుంకుమార్చన,అభిషేకం,అర్చనలు చేసిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ,గొట్టిముక్కల వెంకటేశ్వర రావు అన్న.ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజలందరికి మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖ సం



తోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సుదర్శన్,మేకల రమేష్,ప్రవీ ణ్,పాల్గొన్నారు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి మోసపోకండి

**రామడుగు, నేటిధాత్రి:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి మోసపోకండి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన అంబులెన్స్ ను ప్రారంభించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్. మండలంలోని తిర్మలాపూర్, శ్రీరాములపల్లి, రామడుగు, షానగర్ గ్రామాలలో ప్రజాహిత యాత్ర కొనసాగింది. రామడుగు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాహిత యాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల అనంతరం కేంద్రంలో మళ్లీ ఏర్పడబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్ని సర్వేలు ఇదే చెబుతున్నాయి, అలాంటప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తే, అప్పుల్లో తెలంగాణను ఆదుకోవాలంటే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? పాకిస్తాన్, బంగ్లాదేశ్ పోయి నిధులు తీసుకొస్తారా?"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణలోనూ బీజేపీ ఎంపీలను గెలిపిస్తే కేంద్రాన్ని ఒప్పించి అత్యధిక నిధులు తెలంగాణకు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాముడి గుడి కడుతారని ఎప్పుడైనా అనుకున్నారా? రాముడు గుడి గురించి తరతరాలు చెప్పుకుంటారు. రాముడి గుడి కట్టిన మోదీకి ఓటు వేయాలా? వద్దా? మీకోసం మేము, శోభక్క కొట్లాడినం, మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారని, నాపై వంద కేసులు ఉన్నాయి. మీకోసం పదహారు వందల కి.మి. తిరిగినా, మాబతుకులు ఆగం చేసుకున్నాం. మీరు మాత్రం కాంగ్రెస్ ఓటేశారు. చొప్పదండి నియోజకవర్గంలో ఉపాధి హామీ పనుల కోసం 167కోట్ల 47లక్షలు, రోడ్ల మెటీరియల్ కోసం 72కోట్ల 91లక్షలు, చెట్ల పెంపకం కోసం 88కోట్ల 52లక్షలు కేంద్రం ఇచ్చిందని తెలిపారు. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు ఎందుకు అక్క, అన్ని పనుల కోసం మోదీ నిధులు ఇచ్చారు అంటారు. ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు. ఈసారి అలా చేయకండి దయచేసి వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఇప్పటివరకు హామీలు పూర్తి కాలేదని, గ్యాస్ కనెక్షన్ మహిళల పేరు మీద ఉంటేనే అమలు, ఢిల్లీలో మళ్ళీ వచ్చేది మోదీ ప్రభుత్వమే, కాంగ్రెస్ వాళ్ళకి ఓటేస్తే



ప్రయోజనం ఉండదని, పంట నష్టపోయిన రైతులకు లక్ష రూపాయలు ఇస్తామని అన్నారు, ఒక్క రూపాయి ఇవ్వలేదని, మహిళా దినోత్సవం సందర్భంగా మోదీ గ్యాస్ మీద వంద రూపాయలు తగ్గించారని, రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎకరానికి పదిహేను వేల వరకు సహాయం చేస్తున్నారని, నరేంద్ర మోడీ ప్రధాని కాకుంటే రేషన్, సబ్సిడీలు ఆగిపోతాయని, దయచేసి ఆలోచించండి ఎన్నికలు వస్తున్నాయి, మీరు నాకు ఓటేసి గెలిపిస్తే నేను వెళ్లి మోదీకి ఓటేస్తా, జీతాలు ఇచ్చే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎలా అమలు చేస్తుందని, ప్రధాని అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రయో జనం లేదన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి, తిర్మలాపూర్ ఎంపిటిసి మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శివ, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారి, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, సిరిపురం శంకర్, ఎగుర్ల రవి, ఎపురి పర్శరం, సత్తు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**వనపర్తి నేటిదాత్రి:**

వనపర్తి పట్టణంలో ఈనెల 10 నుండి జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ అయ్యలూరి రఘునాథం శర్మ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేశారు 10 న ఉత్సవమూర్తుల తిరుమంజనం సాయంత్రం అంకురార్పణం పాటాదివాసం 11న ఉదయం ధ్వజారోహణం అగ్ని ప్రతిష్ట హోమం పూర్ణాహుతి బే రీ పూజ దేవత ఆహ్వానం వాహన సేవ 12న ఉదయం హోమము పూర్ణాహుతి సాయంత్రం శ్రీవారి ఎదుర్కోళోత్సవం వాహన సేవ 13న ఉదయం పూర్ణాహుతి హోమము సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవం అశ్విని నక్షత్రం 14న ఉదయం హోమము పూర్ణాహుతి తిరుప్పావై సేవ సాయంత్రం రాధార %శీ% గా హోమం శ్రీవారి రథోత్సవం 15 ఉదయం శతస్థానార్చన హోమం చక్రతీర్థోత్సవం మహాపూర్ణ హుతి సాయంత్రం ద్వాదశరాధన శ్రీ పుష్పయాగం సత్తా వరణ సేవ కుంభ



ప్రోక్షణ . 5 రోజులు మాజీ కౌన్సిలర్ తిరుమ ల్ రైస్ మిల్ యజమాని అంగడి నరేందర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఉంటుందని చైర్మన్ తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి కు కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు వనపర్తి లో 1977 సంవత్సరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట జరిగిందని శ్రీ త్రిదండి శ్రీమన్ నారాయణ స్వామివారు ప్రతిష్ట చేశారని 9 హోమగుండాలతో చేశార ని తెలిపారు అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించామని చెప్పారు ఆనాడు వెంగల్ రెడ్డి అనేక సహాయ సహకారాలు దేవాలయముకు అందించారని ఆయన పేర్కొన్నారు . మా నాయన నరసింహ చార్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు ఉచితంగా రెండున్నర ఎకరాల స్థలం ఇచ్చారని అయ్యలూరి రఘునాథ శర్మ తెలిపారు అదేవిధంగా వనపర్తి లో వివిధ అవసరాల నిమిత్తం భూమిని ఉచితంగా ఇచ్చారని రఘునాథ శర్మ విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో అంగడి నరేందర్ మాజీ కౌన్సిలర్ తిరుమ ల్ నాయుడు ఆలయ సిబ్బంది గంగాధర్ పురోహితులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ

▶▶ సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్‌ల టాటా

▶▶ పార్టీని వీడి బీజేపీలో చేరిన సీనియర్ నేతలు





**భోపాల్, నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ కాంగ్రెస్‌ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాంగ్రెస్ నేతలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ పచౌరీని ఆ పార్టీ మూడుసార్లు రాజ్యసభకు పంపింది. 1990 96 మధ్య రాజ్యసభ సభ్యుడు, రెండోసారి 1996 2002 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2002 నుండి 2008 వరకు మూడోసారి పెద్దల సభకు పంపింది కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకుడు సురేష్ పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా పేరుంది. పచౌరీ 1981 83లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 85లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 1985 88లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 90లో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1990లో హోం, రక్షణ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, 1990 96లో రాజ్యసభ సభ్యుడు, 1995 96లో కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ సహాయ మంత్రి, 1996 2002 సంవత్సరంలో రాజ్యసభ సభ్యుడు, 2000 సంవత్సరంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ (ప్యానెల్), 2002 2008లో రాజ్యసభ సభ్యుడు, 2004లో చీఫ్ విప్ రాజ్యసభ సభ్యుడు, 2004 2008 మధ్య కాలంలో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సభ్యులుగా కొనసాగారు. 2008 2011లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్‌లోని ముఖ్య నాయకులందరూ బీజేపీలో చేరుతున్నారని మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం దిక్కులేనిదిగా అభివర్ణించారు. స్వాతంత్య్రం తర్వాత మహాత్మా గాంధీ కాంగ్రెస్ స్వాతంత్య్ర ఉద్యమమని, కాంగ్రెస్‌ను వెంటనే రద్దు చేయాలని, కొత్త పార్టీ పెట్టుకోవాలని సూచించారన్నారు. కానీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధికార స్వార్థంతో కాంగ్రెస్‌ను రద్దు చేయకుండా ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు శివరాజ్ సింగ్ చౌహాన్. 'జవహర్‌లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ కోరికను నెరవేర్చలేదు, కానీ రాహుల్ గాంధీ ఈ కోరికను నెరవేర్చిన తర్వాత మాత్రమే నిట్టూర్పు విడిచిపెడతారు. కాంగ్రెస్ నాయకత్వంతో విసిగిపోయిన వారి ముఖ్య నాయకులు ఒక్కొక్కరుగా బీజేపీలో చేరుతున్నారు అని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

# పాలకుల తీరుపై చైతన్యం రావాలి !



**నేటిధాత్రి, డెస్క్ :**
ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్ల అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలిసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగిం చడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు.
అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూలమైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణలో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోకపోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకంతో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీయడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించాలి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త



న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడు వేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయ న్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

# తాబేలు లాంటి నిగ్రహం ఉండాలి!

(ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల, నేటిధాత్రి:**
తాబేలు పరిస్థితులకు అనుగుణంగా, బాహ్య అవయవాలను లోలోపలికి దాచుకుంటూ అవసరమైనప్పుడు వెలికి తెచ్చుకుంటుంది. మనిషి కూడా స్థిరచిత్తంతో, లౌకిక అనుభూతులు కలిగించే ఉద్రేకాలపై, అదే విధంగా నియంత్రణ సాధించుకోవచ్చంటారు మహాత్ములు. జ్ఞానేంద్రియాలన్నింటిపై పట్టు సాధించుకొమ్మంటారు. స్థిరబుద్ధి లేని మనిషి తన మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకోలేడు. అహంభావనలు అదుపు తప్పుతుంటాయి. ప్రతికూల అనుభవాలను జీర్ణించుకోలేడు. తనను విమర్శించే వారంతా శత్రువులనుకుంటాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులైనా, జ్ఞానప్రదాతలు గురువులైనా తనతో ఆనందాన్ని పంచుకుంటూ తన హితాన్ని కోరుకునేదెవరైనా, వారు చెబుతున్నదంతా అతడికి లోప భూయిష్ఠంగానే అనిపిస్తుంది. తప్పులు చేస్తూ అవి చిన్నవేనని సరిపెట్టుకుంటాడు. సరిదిద్దుకోలేని పెద్ద తప్పులూ చేస్తుంటాడు. ప్రలోభాలకు లొంగిపోతాడు.స్థిరబుద్ధితో వచ్చే విశిష్టమైన లక్షణాలు మనుషులకు ప్రత్యేకమైన గుర్తింపు తెస్తాయి. స్వశక్తిపై నమ్మకం పెంచుతాయి. వానరుడైనా తన బుద్ధికి ఉన్న స్థిరత్వంతో హనుమంతుడు బుద్ధిమంతుల్లోనే వరిష్ఠుడు అనిపించుకుని కార్యసాధకుడిగా కీర్తిమంతుడయ్యాడు.

# ఇండియా కూటమిలో వయనాడ్ చిచ్చు

## సీసీఐకి ఎలా సర్ది చెబుతారన్నదే ప్రశ్న

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమిలో కొత్త వివాదం మొదలైంది. కేరళ వాయనాడ్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీ రాహుల్ గాంధీ మళ్లీ బరిలో ఉంటారని కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసింది. దీంతో పొత్తు ధర్మాన్ని విస్మరించారన్న ప్రచారం మొదలయ్యింది. వాయనాడ్ నుంచి ఈసారి బరిలో ఉంటామని ఇప్పటికే సీపీఐ ప్రకటించడంతో మిత్రపక్షాల మధ్య పోరు తప్పేలా లేదు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా భార్య అనీ రాజా ఇక్కడ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఎలా సర్ది చెబుతారన్నది కూడా ఇప్పుడు ముఖ్యం. సిపిఐ ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేస్తుందన్నది కూడా ముఖ్యం కానుంది. అయితే కాంగ్రెస్ తొలిజాబితా కూడా విడుదల కావడంతో సీపీఐ పోటీ నుంచి విరమించుకుంటుందా లేక బరిలో కొనసాగుతామని ప్రకటిస్తుందా అనేది తేలాల్సి ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, వాయనాడ్ నియోజకవర్గాల నుంచి రాహుల్ పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో అమేథీలో రాహుల్‌ను బీజేపీ అభ్యర్థి స్మృతీఇరానీ ఓడించారు. అదే సమయం లో వయనాడ్‌లో భారీ మెజార్టీతో గెలుపొందారు. నాటి నుంచి నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించి భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భావి ప్రధానిగా ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో వెనక్కి తగ్గరాదని చూస్తోంది. కేరళ లో కూడా ఇదే ప్రచారం అవుతోంది. రాహుల్ గెలిస్తే ఇక ప్రధాని అవుతారని మాట్లాడుతున్నారు. అయితే ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వాయనాడ్ ఎంపీగా అనర్హత వేటు పడటం ఆ వెంటనే పునరుద్ధరణ జరడగం చకచకాజరిగిపోయాయి. పరువు నష్టం కేసులో దోషిగా నిలబడి వాయనాడ్ కోల్పోయే పరిస్థితి ఏర్పడినా కోర్టు తీర్పుతో రాహుల్‌కు రిలీఫ్ దక్కింది. దీంతో మరోమారు వాయనా డ్‌లో ఆయనకు అనుకూల పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంలా ఇండియా కూటమిలోని పక్షాలు పరస్పరం ఢీ కొంటున్నాయి. ఢిల్లీలో పొత్తు ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ–కాంగ్రెస్ పంజా బ్‌లో పరస్పరం తలపడుతున్నాయి. ఇప్పుడు కేరళలో కూడా ఇండియా కూటమిలోని పక్షాలు అన్ని నియోజకవర్గాల్లో పరస్పరం తలపడతాయా లేక వయనాడ్ స్థానానికి మాత్రమే పరిమితమౌతాయా అనే విషయంలో ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

# సంక్షేమ పథకాలతో ఓటుబ్యాంకు

▶▶ నగదు బదిలీతో మరోమారు అధికారం

▶▶ అభివృద్ధి కార్యక్రమాలకు చెల్లుచీటి



**అమరావతి, నేటిధాత్రి:**
అమరావతి ఉద్యమాన్ని జగన్ ఉక్కుపాదంతో అణివేస్తున్నారు. ఆందోళన లను పట్టించుకోక పోవడం..లేదా వారికి వ్యతిరేకంగా ఇతర గ్రూపులను రెచ్చగొట్టడం..చంద్రబాబు తన కులం వారి కోసం అమరావతిని తయారు చేసారని ప్రచారం చేయడంలో సిఎం జగన్ విజయం సాధించారు. ఈ క్రమంలో విశాఖను రాజధానిగా చేసుకునే క్రమంలో అక్కడ భూ కార్యకలాపాలు ఎప్పుడో ఊపందుకున్నాయి. త్వరలోనే విశాఖకు రాజధాని అంటూ మరోమారు ప్రకటించారు. ఇక అక్కడే ప్రమాణం చేస్తానని , గెలిచివచ్చేది తానేనని జగన్ ప్రకటించారు. అమరావతి కేసు సుప్రీంలో ఉండగానే ఆయన తన విశాఖ రాజధాని కలను సాకారం చేసుకునే దిశగా వేగంగా పావులు కదిపినా సాకారం కాలేదు. అమరావతి భూముల విషయంలో రైతుల ఆందోళనలను పట్టించుకోక పోవడం కూడా అలవాటుగా చేసుకున్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇబ్బడి ముబ్బడిగా కంపెనీలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి మేళ్లు పొందిన వారి నుంచి వాటిలో 'పెట్టుబడులు' పెట్టించారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. కేసులు పడ్డాయి. జైలుకు కూడా వెళ్లారు. ఇక తాజాగా ఎపిలో అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తీరు ఖాళీ ఖజానాకు నిదర్శనంగా మారింది. సంక్షేమం పేరిట అడ్డమైన పథకాలు అమలు చేస్తూ బలమైన ఓటు బ్యాంకు ఏర్పాటుకు ఆయన ఎత్తుగడ వేశారు. విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ కార్యక్రమాలను సంక్షేమం పేరుతో అమలు చేయడం వల్ల రాష్ట్రం దివాళా దిశగా చేరింది. ఖజానా ఖాళీ అయ్యింది. అప్పులపాలు అవుతు న్నప్పటికీ ఎవరు కూడా ఎదరించడం లేదు. ఎదరించినా పట్టించుకోవడం లేదు. తమకు సహాయం చేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, జగన్ అప్పులు చేసి మరీ ఇస్తున్నాడని ఆయనపై సానుభూతి వెల్లువెత్తేలా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను జగన్ తీర్చబోరు. ప్రజలు కూడా తమకు ఏమి వస్తుందా అన్నదే చూస్తున్నారు తప్ప రాష్ట్రానికి కలిగే నష్టాన్ని గమనించడం లేదు. రేపటి గురించి ఎవరు కూడా పెద్దగా ఆలోచిం చడం లేదు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించి సంక్షేమ మోడల్‌ను ఎంచుకోవడంలోనే జగన్ వ్యూహం దాగి ఉంది. సంక్షేమం మాటున పన్నుల భారం వేస్తున్న ప్పటికీ, ప్రజలకు తమపై భారం పడిందన్న విషయమే తెలియడం లేదు. అధికార పార్టీ నాయకులందరూ సంక్షేమ పథకాల గురించే మాట్లాడుతున్నారు గానీ అభివృద్ధి ఊసే ఎత్తడం లేదు. ఈ ఐదేళ్లలో తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని ఆ రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రెడ్డి చేసిన ప్రకటన చూస్తుంటే..నవ్వు తెప్పిస్తోంది. ఎక్కడ ఎన్ని పరిశ్రమలు వచ్చాయో తెలియదు. కెసిఆర్ లాగా తమది ధనిక రాష్ట్రం అన్నట్లుగా ఉంది. ముఖ్యమంత్రి జగన్ రాజకీయ ఒడిదుడుకులు ఇంకా ఎదుర్కో లేదు. కారణం టిడిపి కూడా బలంగా లేకపోవడమే. పోలీసులను, అధికార వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో ఫలితాలను ఏకపక్షం చేసుకుంటున్నారు. దీంతో ప్రజలు కూడా తమవైపే ఉన్నారని అధికార పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. నిజానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధికార పార్టీకి అంత అనుకూలంగా ఏమీ లేవు. అధికారంతోపాటు డబ్బు కూడా పుష్కలంగా ఉన్నందున ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగానే ఉంటాయి. అయితే పరిస్థితులు ఎల్లవేళలా ఒకేరీతిన ఉండకపోవచ్చు. మున్ముందు మరింత దారుణంగా ఉంటాయనడానికి కూడా సందేహం లేదు. అభివృద్ధి కుంటుపడితే అన్నివిధాల నష్టపోయేది రాష్ట్రమే అని పాలకుల గుర్తించాలి. అందుకు పాలకులు తమ విధానాలను మార్చుకుంటే మంచిది. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎలా స్పందిస్తారన్నది కూడా ముఖ్యం.

# మెదక్ ఎంపీగా కేసీఆర్ పోటీ ఖాయమా ?


▶▶ ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్

▶▶ బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది చూస్తున్న కాంగ్రెస్

▶▶ బిజెపి కూడా వేచిచూసే ధోరణి



**మెదక్, నేటిధాత్రి:**
ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పుడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడడంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు. కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఏదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.



# శరీరంలో ఏడాది పాటు కొవిడ్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కొవిడ్ తగ్గినప్పటికీ బాధితుల రక్తంలో వైరస్ శకలాలు(యాంటిజెన్లు) 14 నెలల పాటు ఉంటున్నాయని, కణజాలంలో దాదాపుగా రెండేండ్ల వరకు ఉంటున్నట్టు పరిశోధకులు తాజాగా గుర్తించారు. చాలామందిలో లాంగ్ కొవిడ్‌కు ఇదే కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. వ్యాధి తీవ్రత తక్కువగా ఉన్న వారి కంటే ఎక్కువున్న వారిలో, దవాఖానలో చికిత్స తీసుకున్న వారిలో వైరస్ యాంటిజెన్లు రెట్టింపు స్థాయిలో ఉంటున్నట్టు గుర్తించారు. లాంగ్ కొవిడ్‌కు, గుండెపోట్లకు ఈ వైరస్ శకలాలే కారణమా అనేది కచ్చితంగా నిర్ధారించేందుకు మరింత లోతుగా పరిశోధన చేయాల్సి ఉందని పరిశోధకుడు మైఖేల్ పెలుసో పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది!!!

- ఆర్థిక భారమున్నా "ఆరు" గ్యారంటీలు అమలు చేస్తాం!!!
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్!!!
- మహిళలకు రైల్వేల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి!!!
- రాహుల్ గాంధీ దృష్టికి తీసికెళ్తా : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి!!!

**జగిత్యాల, నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారం పడ్డా ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల లో కళ్యాణలక్ష్మి, షాధిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆర్థిక వ్యవస్థ లోటు ఉందని ఆర్థిక భారం అయినప్పటికీ ప్రజలకిచ్చిన వాగ్దానాలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతంకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లలోపు గృహ విద్యుత్ మాఫీ, 500 లకే సిలిండర్,10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేశామని,11 న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని చెప్పారు. రైతులకు మద్దతు ధర కల్పించి కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు చేసి రైతుల కండ్లల్లో సంతోషాన్ని నింపుతామని లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పిటవేస్తూనే అన్ని వర్గాలను, అన్ని రంగాలను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్7తర్వాత పెళ్లైన పేదింటి ఆడ బిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పథకం వర్తిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైందని దీనికోసం ప్రభుత్వం ఆర్టీసీకి 300 కోట్లు రిపేమేంట్ చేసిందన్నారు.200 యూనిట్ల లోపు వాడుకున్న గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం తెలంగాలో చేపట్టగా 90 శాతం ప్రజలకు ఉపయోగపడుతుందని,



దేశంలో ఎక్కడా ఈ పథకం లేదని ,500 లకే మహిళలకు సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా రైల్వేల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి జీవన్ రెడ్డి సూచించారు. రైల్వేల్లో జనరల్ బోగీల్లో ఈ సౌకర్యం వర్తింప చేస్తే బాగుంటుందని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. .ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్లు, ఎంపిపి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో, నానో ప్లాస్టిక్‌తో గుండెపోటు!

**లండన్, నేటిధాత్రి:**
మైక్రో, నానో ప్లాస్టిక్ మనుషుల ఆరోగ్యానికి పెనుముప్పుగా మారుతున్నాయి. శరీరంలోకి చేరుతున్న మైక్రో, నానో ప్లాస్టిక్ వల్ల గుండెపోటు, క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ఇటలీకి పరిశోధకులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలు న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమయ్యాయి. కరోటిడ్ ఆర్టెరీల్లో (మెదడుకు రక్త సరఫరా చేసేందుకు మెడకు ఇరువైపులా ఉండే ధమనులు) నానో ప్లాస్టిక్స్ ఉన్న వారిలో గుండెపోటు వచ్చే ముప్పు ఇతరుల కంటే రెట్టింపు అవుతున్నట్టు వీరు తేల్చారు. కరోటిడ్ ఆర్టెరీలను చెడు కొలెస్ట్రాల్ బ్లాక్ చేసినట్టుగానే నానోప్లాస్టిక్స్ వల్ల కూడా జరుగుతుందని పేర్కొన్నారు. కరోటిడ్ ఎండార్టెరెక్టోమీ చేసి తొలగించిన 257 మంది కరోటిడ్ అర్టెరీలపై అధ్యయనం జరిపిన పరిశోధకులు ఈ విషయాన్ని గుర్తించారు. మనుషుల జబ్బులకు, ప్లాస్టిక్‌కు సంబంధముందని గుర్తించిన



మొదటి అధ్యయనం ఇదేనని, గుండెసంబంధ సమస్యలకు ప్లాస్టిక్ కారణమని తమ అధ్యయనంలో గుర్తించినట్టు ప్రొఫెసర్ రఫేలె మార్ఫెల్లా తెలిపారు. 0.2 ఇంచుల నుంచి ఒక ఇంచులో 25,000వ వంతు వరకు పరిణామంలో ఉండే ప్లాస్టిక్ శకలాలను మైక్రో ప్లాస్టిక్‌గా పరిగణిస్తారు. ఇంతకంటే చిన్నగా ఉంటే ప్లాస్టిక్ శకలాలను నానో ప్లాస్టిక్‌గా పిలుస్తారు.

# విమానం గాల్లో ఉండగా ఊడిన టైరు!

**లాస్ ఏంజెల్స్, నేటిధాత్రి:**
బోయింగ్ విమానాలు తరచూ మొరాయిస్తూ ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో గాల్లోకి ఎగిరిన విమానం అత్యవసర ద్వారం ఊడిపోగా తాజాగా టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే మరో విమానానికి చక్రం ఊడిపోయింది. గురువారం శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో ఈ ఘటన జరిగింది. జపాన్ వెళ్లాల్సిన బోయింగ్ 777 జెట్ లైనర్ గాల్లోకి ఎగిరిన కొన్ని సెకన్లకే విమాన చక్రం ఊడిపోయింది. అది కాస్తా విమానాశ్రయ ఉద్యోగుల కారు పార్కింగ్ కోసం ఉపయోగించే స్థలంపై పడటంతో ఒక కారు ధ్వంసమైంది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో 249 మంది ప్రయాణి




స్తున్నారు. హఠాత్తుగా చక్రం ఊడిపోవడంతో విమానాన్ని అత్యవసరంగా లాస్ ఏంజెల్స్ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.


# బాలికపై వీధి కుక్కల దాడి కాపాడిన ఒక వ్యక్తి

**లక్నో, నేటిధాత్రి:**
ఒక బాలికపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఆ చిన్నారిని రోడ్డుపై ఈడ్చాయి. గమనించిన ఒక వ్యక్తి కుక్కల బారి నుంచి ఆ బాలికను కాపాడాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నగర్ కొత్వాలి ప్రాంతంలో వీధి కుక్కలు రెచ్చిపోయాయి. శుక్రవారం ఐదు కుక్కలు బాలికను వెంబడించాయి. దీంతో వాటి బారి నుంచి రక్షించుకునేందుకు ఆ చిన్నారి రోడ్డుపై పరుగులుతీసింది. అయినప్పటికీ ఆమె ప్రయత్నం ఫలించలేదు. కింద పడిన ఆ బాలికను కుక్కలు ఈడ్చాయి. కాగా, బాలిక అరుపులు విన్న ఒక వ్యక్తి వెంటనే స్పందించాడు. పరుగున ఆ చిన్నారి వద్దకు వచ్చాడు. కుక్కలను అక్కడి నుంచి తరిమాడు. వాటి బారి నుంచి బాలికను కాపాడాడు. ఆ చిన్నారిని చేతుల్లోకి ఎత్తుకుని ఆమె తల్లికి అప్పగించాడు. ఇంతలో కొందరు స్థానికులు అక్కడకు వచ్చారు. కుక్కల దాడిలో గాయపడిన ఆ బాలికను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# 93 ఏండ్ల వయసులో ఆరో పెండ్లి..

## జూన్‌లో ఎలెనా జుకోవాతో రూపర్ట్ మర్డోక్ వివాహం





**వాషింగ్టన్, నేటిధాత్రి:**
మీడియా టైకూన్‌గా పేరుగాంచిన 93 ఏండ్ల రూపర్ట్ మర్డోక్ ఆరోసారి పెండ్లి చేసుకోబోతున్నాడు. 67 ఏండ్ల ఎలెనా జుకోవాతో నిశ్చితార్థం చేసుకున్న మర్డోక్.. కాలిఫోర్నియా వైన్ యార్డ్ ఎస్టేట్‌లోని మొరాగాలో జూన్‌లో పెళ్లికి ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. గతేడాది కూడా మర్డోక్ రేడియో హోస్ట్ ఆన్‌లెస్లీ స్మిత్‌ను(ఐదో భార్య) వివాహం చేసుకున్నాడు. కానీ వీరి వివాహ బంధం నెల రోజుల కన్నా ఎక్కువ కాలం సాగలేదు.

### ఎలెనా జుకోవా ఎవరు?

జుకోవా రష్యాకు చెందిన రిటైర్డ్ మాలిక్యులర్ బయాలజిస్ట్. మధుమేహం పరిశోధనలో స్పెషలిస్ట్. 1991లో మాస్కో నుంచి అమెరికాకు వెళ్లారు. మర్డోక్‌కు తన మూడో మాజీ భార్య డెంగ్ ఏర్పాటు చేసిన ఓ పార్టీలో జుకోవాతో పరిచయం ఏర్పడిందట. డెంగ్‌కు 2013లోనే మర్డోక్ విడాకులు ఇచ్చేశాడు. జుకోవా గతంలో రెండు సార్లు రష్యన్ ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్ జుకోవ్‌తో పెండ్లి చేసుకున్నది. వారిద్దరికి ఓ కూతురు కూడా ఉన్నది. రూపర్ట్ మర్డోక్ నాల్గవ భార్య సూపర్ మోడల్ జెర్రీ హాల్. ఈమెకు 2022లో విడాకులు ఇచ్చాడు. మర్డోక్‌కు మొత్తం ఆరుగురు సంతానం ఉన్నారు.

# మధ్యప్రదేశ్ సచివాలయంలో భారీ అగ్నిప్రమాదం

**మధ్యప్రదేశ్, నేటిధాత్రి:**
రాష్ట్రంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాజధాని భోపాల్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంటలు చెలరేగాయి. సచివాలయం చివరి అంతస్థులో శనివారం ఉదయం పెద్ద ఎత్తున పంటలు ఎగసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు.




# ఘోర రోడ్డు ప్రమాదం..మూడు బైకులు ఢీ.. నలుగురు మృతి

**అమరావతి, నేటిదాత్రి:**
ఏపీలోని అల్లూరి జిల్లాలో జరిగిన ఘోరరోడ్డు ప్రమాదం లో నలుగురు మృతిచెందారు. జాతరకు వెళ్తున్న యువకుల బైకులు ఒకదానికొకటి ఢీకొనగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. న్ని రాత్రిన నందివలసలో శివరాత్రి జాతరకు యువకులు వెళ్తుండగా అరకులోయ మండలం మాదాల పంచాయతీ దమ్ముగుడి వద్ద అదుపుతప్పి ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. బైకుపై ఉన్న నలుగురు తీవ్రగాయాలతో చనిపోగా మరో ఐదుగురికి గాయాలయ్యాయి. వీరిని చికిత్సనిమిత్తం ఆస్పత్రికి




తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు

# మేం ఐదేండ్లలో చేసిన అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్‌కు 20 ఏండ్లు పట్టేది



**డేస్క్,నేటిధాత్రి:**
ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం గత ఐదేండ్లలో చేసిన అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీకి 20 ఏండ్లు పట్టేదని మోదీ ఎద్దేవా చేశారు. ఇవాళ అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం రాష్ట్ర రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య, పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలమైన లింకుగా మారబోతున్నదని ప్రధాని చెప్పారు. ఇవాళ ఇక్కడ రూ.55,600 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందని అన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోదీ గ్యారంటీ అంటే ఏమిటో స్పష్టంగా అర్థమవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యానించారు. మోదీ గ్యారంటీ ఎలా పని చేస్తున్నదో యావత్ ఈశాన్య భారతదేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధి కోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులు చేస్తోందని ప్రధాని విమర్శించారు.

# నైజీరియాలో 287 మంది విద్యార్థుల కిడ్నాప్

**అబుజా: నేటిధాత్రి:**
పశ్చిమాఫ్రికాలోని నైజీరియాలో సాయుధులు గురువారం ఓ పాఠశాలపై దాడి చేసి, 287 మంది విద్యార్థులను కిడ్నాప్ చేశారు. కదున స్టేట్‌లోని కురిగ టౌన్‌లో ఈ దారుణం జరిగింది. ఈ అపహరణకు బాధ్యత తమదేనని ఇప్పటి వరకు ఎవరూ ప్రకటించలేదు. కదున గవర్నర్ ఉబ సాని ఈ పాఠశాలను సందర్శించి, ప్రజలకు సంఘీభావం తెలిపారు. అపహరణకు గురైన ప్రతి స్టూడెంట్‌ను తిరిగి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. నైజీరియా ఉత్తర ప్రాంతంలోని పాఠశాలలపై సాయుధులు తరచూ దాడులు చేస్తూ, పెద్ద ఎత్తున అపహరణలకు పాల్పడుతూ, భారీగా సొమ్మును వసూలు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే సుమారు 200 మందిని అపహరించారు. వీరిలో అత్యధికులు



మహిళలు, బాలికలే. నైజీరియాలో భద్రత దిగజారుతున్నదనడానికి ఈ రెండు సంఘటనలు ఉదాహరణలని పరిశీలకులు చెప్తున్నారు. బోలా టినుబు గత ఏడాది జరిగిన నైజీరియా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచారని, హింసకు తెరదించుతానని హామీ ఇచ్చారని, ఇప్పటికీ పరిస్థితులు మెరుగుపడలేదని ఆరోపిస్తున్నారు.

# జగద్గిరిగుట్టలో బాలికపై అత్యాచారం నిందితుడిపై పోక్సో కేసు నమోదు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఓ బాలిక అత్యాచారానికి గురైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడు సిద్ధుపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బాలిక తల్లి తన భర్త నుంచి విడిపోయింది. ఆ తర్వాత చంద్రశేఖర్ అలియాస్ సిద్ధూతో సహజీవనం చేస్తోంది. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉండగా, వారు తండ్రి వద్దే ఉంటున్నారు. అయితే గతేడాది దసరా పండుగకు బాలిక తల్లి వద్దకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఒంటరిగా ఉన్న బాలికపై సిద్ధూ పలుమార్లు అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. దసరా నుంచి వేధింపులు



సాగుతుండటంతో తాళలేక బాధిత బాలిక తన తల్లికి చెప్పింది. దీంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సిద్ధూపై పోక్సో కేసు నమోదు చేశారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- బైక్‌ను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టిన ఆటో



**ముంబై, నేటిధాత్రి:**
మహారాష్ట్రలోని భివండిలో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. ప్రధాన రహదారిపై ఓ ఆటో అతి వేగంతో దూసుల్లి డివైడర్‌ను ఢీకొట్టింది. అయితే రోడ్డు దాటుతున్న యాక్టివాను తప్పించే క్రమంలో.. వేగంతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టినట్లు సీసీటీవీ కెమెరాలో రికార్డు అయింది. ఈ ప్రమాదంలో ఆటో వెళ్తున్న ఐదుగురిలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


# ఖమ్మం జిల్లాలో ప్రైవేటు బస్సు బోల్తా 15 మందికి తీవ్ర గాయాలు

**ఖమ్మం, నేటిధాత్రి:**
ఖమ్మం జిల్లా కూసుమంచి సమీపంలో ప్రైవేటు ట్రావెల్ బస్సు బోల్తా పడింది. సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారిపై లోక్యాతండా వంతెన వద్ద శనివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు హైదరా




బాద్ నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. డ్రైవర్ అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

# ఆరోగ్య ధాత్రి



## మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువరు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.

ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, పైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

## పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?



పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?

రోగ నిరోధక శక్తి

పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణ శక్తి

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మం, కేశాల ఆరోగ్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.

## ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్ధాల విషయంలో జాగ్రత్త వహించాలి.

ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.

ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ

శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

## అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్ధాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.

అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్‌ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.

అరటి ఆకుల్లో పాలీపెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే




ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీపెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

## హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.

స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.



**వెన్న వాడకాన్ని తగ్గించాలి**
**అధికంగా కూరగాయల వాడకం**
**మైదా బదులు గోధుమ పిండితో పావ్స్**
**ఉప్పు వాడకం తగ్గించాలి**
**సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి**

## ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.

అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్ధాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్ధాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలెట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..




**ఎగ్స్**
**నట్స్**
**పాలకూర**
**ఉసిరి**
**డైరీ ప్రోడక్ట్స్**

## మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్ధాల ఎంపిక సులువవుతుంది.

వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్ధాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.



తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్ధానంలో పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

## లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్ధదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.

నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి. లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్ధాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్



వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

## మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

### ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం ) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.

మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపోరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.

తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం





మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు

# పంతమా! భరతమా!!











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888




**హైదరాబాద్, నేటిధాత్రి:** రాజకీయాలలో రేవంత్‌రెడ్డి ఆట మొదలుపెట్టారా? వేట మొదలుపెట్టారా? అన్నది కొద్ది రోజులైతే పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుంది. ఇప్పటికైతే మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కాలేజీల మీద దాడులు, అక్రమార్కుల మీద ఉక్కుపాదానికి శ్రీకారం అన్న మాటలైతే వినిపిస్తున్నాయి. వీటిని కొనసాగిస్తారా? లేక ఇక్కడితోనే ఆగిపోతారా? అన్న దానిపై కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అయితే మల్లారెడ్డికి అన్ని అనుమతులు ఇచ్చింది అధికారులే..ఇప్పుడు నిబంధనలను మల్లారెడ్డి ఉల్లంఘించిండు! అని చెబుతున్నది అధికారులే..కూల్చివేతలకు అనుమతులు ఇచ్చింది! అధికారులే...మల్లారెడ్డి అధికారంలో వున్నప్పుడు ఆయన చేసిన తప్పులు ఎలా ఒప్పైనట్లు..ఇప్పుడు తప్పెట్లైనట్లు అన్నది కూడా తేలాల్సిన అవసరం వుంది. నిజానికి ఆది నుంచి మల్లారెడ్డి మీద అనేక ఆరోపణలున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు వందల సంఖ్యలో వున్నాయి. అయినా ఆయనను రాజకీయ పార్టీలు నెత్తిన పెట్టుకున్నాయి. ఆయనను గొప్పగా కీర్తించాయి. ఆయనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయి. మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమ కారుడు కాదు..ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలకు, పార్టీలకు వంతపాడిన వ్యక్తే. ఆ పార్టీలకు నిధులు సమకూర్చిన వ్యక్తే. కాలేజీలకు అనుమతులు అప్పుడు కూడా పొందినవే.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రెండు కళ్ల సిద్దాంతం పేటెంటు వున్న చంద్రబాబు పార్టీ నుంచే మల్కాజిగిరి నుంచి పోటీ చేశాడు. గెలిచారు. ఆనాడు చంద్రబాబును అంతగా కీర్తించిన మల్లారెడ్డి లాంటి నాయకుడు మరొకరు లేరు. చంద్రబాబు రాజకీయ జీవితంలో మల్లారెడ్డి పొగిడినన్ని పొగడ్తలు చంద్రబాబు విని వుండరు. తర్వాత బిఆర్‌ఎస్‌లో చేరి అదే పొగడ్తల పరంపరను మల్లారెడ్డి కొనసాగించారు.

కేసిఆర్‌ను బుట్టలో వేసుకున్నాడు. కేసిఆర్‌ను కూడా అంతకు ముందు ఎవరూ కీర్తించనంతగా కీర్తించాడు. ఆ తర్వాత కేటిఆర్‌ను కూడా ఆకాశానికెత్తాడు. ఎమ్మెల్యే అయ్యాడు. మంత్రి కూడా అయ్యాడు. అదే సమయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి కూడా గతంలో అనేక విమర్శలు ఎదుర్కొనాడు. ప్రతిగా ఆనాడు మల్లారెడ్డి తన జీవితంలో ఎవరినీ తిట్టనన్ని తిట్లు రేవంత్‌రెడ్డిని తిట్టారు. ఒకటా..రెండా.. మీడియా రాయలేని భాషలో రేవంత్‌రెడ్డిని తూర్పార పట్టాడు. సవాళ్ల మీద సవాళ్లు చేశాడు. తొడలు కొట్టాడు. లేని మీసం మెలేశాడు. మంత్రిని అన్న సోయి కూడా మర్చిపోయి మీడియా సమావేశంలో అంతంతెత్తు ఎగిరాడు. సహజంగా నాయకులు రాజకీయ సభల్లో రెచ్చిపోతుంటారు. కాని మల్లారెడ్డి ఆ సంప్రదాయానికి చరమగీతం పాడాడు. విలేకరులసమావేశంలో కూడా ఇలా మాట్లాడొచ్చని కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాడు. బూతులకే కొత్త బాష్యం నేర్పాడు. అంతలా మల్లారెడ్డి ఆనాడు రెచ్చిపోవాల్సిన పనిలేదు. కాని అదికారం వుంది కదా అని, మంత్రి హెూదాలో వున్నానని, కేసిఆర్ అండదండలున్నాయని రెచ్చిపోయాడు. ఏదొఒకనాడు రేవంత్ రెడ్డి చేతికి అధికారం వస్తే తన పనేమౌతుందని ఆలోచించలేకపోయాడు. నోరుందని కదా అని రెచ్చిపోయాడు. నోటికిష్టమొచ్చినట్లు రేవంత్‌రెడ్డిని తిట్టాడు. ఇప్పుడు అనుభవిస్తున్నాడు. గొడగొడ ఏడుస్తున్నాడు. అసలు మల్లారెడ్డిమీద వున్న ఆరోపణలు అన్నీ ఇన్ని కావు. చెప్పుకుంటూ పోతే చాట భారతమే అవుతుంది.

అయితే ఇక్కడ ప్రజలనుంచి వస్తున్న ప్రశ్న ఒక్కటే..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ కట్టడాల కూల్చివేత అన్నది మల్లారెడ్డి వరకే పరిమితమౌతుందా? నిరంతరం కొరసాగుతుందా? అంతే కాకుండా మల్లారెడ్డి మీద రేవంత్‌రెడ్డి పగ సాగిస్తున్నారా? పంతం నెరవేర్చుకుంటున్నారా? లేక అక్రమార్కుల భరతం పడుతున్నారా? అన్నది తేలాలి. ఎందుకంటే మల్లారెడ్డితో దుర్మార్గుల పని పట్టడం మొదలైందనుకుంటే మరో చోట కూడా మొదలైతే ప్రజల ఆలోచన మరో రకంగా వుండేది. మల్లారెడ్డి అక్రమాలు, మల్లారెడ్డి చేసిన మోసాలు కేవలం మేడ్చల్ జిల్లాకే పరిమితం. కాని మిగతా జిల్లాల ప్రజలు వివరాలు పూర్తిగా తెలియకు సానుభూని చూపించే అవకాశం వుంది. అప్పుడు ఆది కాస్త మేడ్చల్‌దాకా పాకే ప్రమాదముంది. ప్రభుత్వం చేస్తున్నది తప్పనే అభిప్రాయం జనంలోకి వెళ్లేందుకు ఆస్కారముంది. రాజకీయాల్లో ఏది సాధ్యమో! ఏది అసాధ్యమో!! చెప్పడం ఎవరి వల్ల కాదు. మల్లారెడ్డిమీద కాలేజీల మీద కొనసాగుతున్న దాడులు తెలంగాణ వ్యాప్తంగా సాగితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎంతో పేరు వస్తుంది. అక్రమార్కులందరికీ శంకరగిరి మాణ్యాలే అన్న సంకేతాలు వెళ్తే తప్పు చేసిన వారు భయపడతారు. తప్పు చేయాలంటే ఎవరైనా వణుకుతారు. తప్పు చేసినందుకు మల్లారెడ్డి శిక్ష అనుభవిస్తున్నాడన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాలి.

తెలంగాణలో మల్లారెడ్డిలాగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నవాళ్లు కోకొల్లలున్నారు. అన్ని పార్టీలలో వున్నారు. వారందరినీ గుర్తించేందకు ఏదైనా టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేస్తారా? అన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ ఆక్రమణలపై నేటిధాత్రి అనేక కథనాలు ప్రచురించింది. అందులో భాగ్యనగర్ స్టూడియో వ్యవహారం, అనేక రియలెస్టేట్ కంపనీల బాగోతం, జూబ్లిహిల్స్‌లోని గుట్ట గుడి వ్యవహారాలను వెలుగులోకి తెచ్చి అక్షర పోరాటం సాగించింది. ముఖ్యంగా జూబ్లీహిల్స్‌లో పది ఎకరాలలో విస్తరించి వున్న గట్టను నేల మట్టం చేశారు. ఆ గట్టకు ఆనుకొని వున్న మరో 4 ఎకరాలు స్వాహా చేశారు. నిజానికి ఆ గట్ట ఒక వన్యప్రాణ ప్రాంతం. ఆ గట్టమీద జాతీయ పక్షి నెమళ్లు కొన్ని వందల సంఖ్యలో వుండేవి. అదే గుట్ట మీద అభయాంజనేయ స్వామీ గుడి వుండేది. ఆ గుడితో ఎంతో మంది భక్తులకు అనుబంధం వుంది. నిత్యం దీప దూప నైవేద్యాలతో ఆ గుడి కళకళలాడుతుండేది. కాని చూస్తుండగానే గుట్టను ఆనవాలు లేకుండా చేశారు. దేవుణ్ణి ఓ మూలన పడేశారు. నెమళ్ల జాడ ఏమైందో చెప్పిన నాదుడు లేడు. అసలు ప్రభుత్వం ఇవ్వాల్సిన స్థలమెంత? ఇచ్చిందెంత? సదరు వ్యాపారి అవతారంలోవున్న ప్రజాప్రతినిధి ఆక్రమించిన భూమి ఎంత? అన్నదానిపై ప్రతిపక్షంలో వున్న సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి







రేవంత్ రెడ్డే దానిపై ధ్వజమెత్తారు. ఓసారి మీడియా సమావేశం కూడా ఏర్పాటుచేయించారు. అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. ఆ స్థలంలో రియల్ వ్యాపారం జరుగుతోంది.

ఆకాశహర్మ్యాలు నిర్మాణం సాగిస్తున్నారు. వాటిని కూల్చేసే శక్తి ప్రభుత్వానికి వుందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గట్ట కూల్చడమే తప్పు. వణ్య ప్రాణలున్న ప్రాంతాలను ప్రైవేటు వ్యక్తులు అప్పగించడం మరో తప్పు. కొన్ని వేల కోట్ల రూపాయల భూములను అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, లబ్ధిపొందడాన్ని ఆనాడు ప్రశ్నించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు దానిపై చర్యలు తీసుకుంటారా? అక్కడికి కూడా బుల్డోజలర్లు పంపిస్తారా? ప్రభుత్వ భూములు వెనక్కి తీసుకుంటారా? ప్రభుత్వ భూములను అప్పగించిన వారిపై చర్యలుంటాయా? అన్న విషయాలపై కూడా స్పందించాల్సిన అవసరం వుంది. ఈ గుట్ట గుడి వ్యహారంలో ఆనాడు కాంగ్రెస్‌లో వున్న దాసోజు శ్రవణ్ ఇప్పుడు బిఆర్‌ఎస్‌లో వున్నారు. ఆ వివరాలు పూర్తిగా సిఎం రేవంత్‌రెడ్డికి తెలుసు. ఇక భూదాన్ భూములు వ్యవహారాలకు లెక్కేలేదు. తెలంగాణకు స్వాతంత్ర్యం రాకముందే, తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న సమంయలోనే ఆచార్య వినోభాబావే తెలంగాణ నుంచి భూ దానోద్యమం ప్రారంభించారు. ఆ సమయంలో ఒకప్పటి పోచంపల్లి ప్రాంతంలో రాంచంద్రారెడ్డి వంద ఎకరాల భూమిని దానం చేశారు. అవే భూములను అప్పుడే వినోభాబావే అక్కడి ప్రజలకు పంచారు. అలా మొదలైన భూదాన్ భూముల సేకరణ, పంపకాలు తెలంగాణలో అనేక చోట్ల జరిగాయి. ముఖ్యంగా అప్పటి హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల పరిసరాలలో పెద్దఎత్తున భూములు సేకరించి, ప్రజలకు పంచడం జరిగింది. అయితే వాటికి ఇప్పటికీ లెక్కా పత్రం సరిగ్గా లేదు. దాంతో భూములను మింగేసేవారు, తర్వాత కాలంలో కన్నేసి వారి నుంచి అడ్డికి పావుసేరుకు సేకరించారు. భూములు వ్యాపారాలు చేశారు. గత ముప్పై ఏళ్లలో ఆ భూముల ఆక్రమణలు విస్తృతంగా జరిగాయి. మరి అలాంటి వారి మీద దృష్టిపెడితే కొన్ని వేల ఎకరాలు ప్రభుత్వ వశమౌతాయి. కొన్ని లక్షల కోట్ల విలువైన భూములు ప్రభుత్వపరమౌతాయి. అక్రమార్కుల చెరనుంచి ఆ భూములు విడిపించబడతాయి. వాటిపై కూడా సిఎం. రేవంత్ రెడ్డి దృష్టిపెడితే రాష్ట్రానికి మేలు. లేకుంటే సిఎం. పంతం కొద్ది చేస్తున్నారన్న అపవాదులు మోయాల్సివుంటుంది.







మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999